సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 17/05/2019**

**పద్మశ్రీ డా. విఠల్‌రావ్ విఖే పాటిల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., నాశిక్, మహారాష్ట్ర - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 35A క్రింద నిర్దేశాల పొడిగింపు**

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సబ్-సెక్షన్ 1, సెక్షన్ 35A (సెక్షన్ 56 తో కలిపి), తమకు దఖలుపరచిన అధికారాలతో, **పద్మశ్రీ డా. విఠల్‌రావ్ విఖే పాటిల్ కోఆపరేటివ్ బ్యాంక్ లి., నాశిక్, మహారాష్ట్రకు** మే 19, 2018 పనివేళల ముగింపు సమయం నుండి నిర్దేశాలు జారీచేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ నిర్దేశాలు మరొక నాలుగు నెలలపాటు – మే 19, 2019 నుండి సెప్టెంబర్ 17, 2019 వరకు - పొడిగించింది. వీటిని సమీక్షించవచ్చు. ఈ నిర్దేశాల ప్రతి, ప్రజల సమాచారంకొరకు, **పద్మశ్రీ డా. విఠల్‌రావ్ విఖే పాటిల్ కో-ఆపరేటివ్ బ్యాంక్** ప్రాంగణంలో ప్రదర్శింపబడినది. పరిస్థితులకు అనుసారంగా, రిజర్వ్ బ్యాంక్, ఈనిర్దేశాలలో మార్పులు చేయవచ్చు. పై నిర్దేశాలు జారీ చేసినంత మాత్రాన, బ్యాంకుయొక్క లైసెన్స్ రద్దు చేసినట్లు భావించరాదు. బ్యాంక్, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేవరకు, కొన్ని నిబంధనలతో బ్యాంకింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తుంది.

**శైలజా సింగ్**
**డిప్యూటీ జనరల్ మానేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/2705**